కథ

# పెంపకం

-తురగా జానకీరాణి

ఎదురు వాకిట్లో ఏదో గొడవ వినిపించి తలుపు తీసి చూసింది సరస్వతి. ఏడెమిదిమంది పిల్లలతో, స్కూలు బ్యాగులతో నిండి వున్న రిక్షాలోంచి, నాలుగేళ్ళ పిల్లవాడు దూకడానికి ప్రయత్నిస్తున్నాడు. రిక్షామనిషిని పీకి, కొట్టి బ్యాగు విసిరేసి, పెద్దగా ఏడుస్తూ నానా రభస చేస్తున్నాడు. ఆ పిల్లవాడితల్లి, తండ్రి కలిసి వాడిని సముదాయించాలని, బెదిరించాలని రకరకాలుగా ధ్వనులు చేస్తూ అవస్థడుతున్నారు. ఐనా వాడు దూకే శాడు. రిక్షామనిషి ఓర్పుగా తన వంతు ప్రయత్నంచ చేస్తూ, పిల్లవాడిని ఎత్తుకుందామని దగ్గరగా వెళ్ళాడు. ఈలోగా అంతకు ముందే రిక్షాలో ఎక్కి కూర్చున్న ఆ బాబు అక్క, ఏడేళ్ళది, కిందకి దూకి, తన సంచీ,వగైరా తీసుకుని అమ్మ నాన్న పక్కన నిలబడింది.


"నువ్వెందుకు దిగావే? స్కూలుకి వెళ్లు" అని అరిచింది అమ్మ. "తమ్ముడు ఏడ్చి రాగాలు పెట్టి,దిగేస్తే, వాడినిస్కూలు మానిపించేశారు. నేను ఒక్కత్తెనే వెళ్ళాలా?" అన్నట్లుగా చూసింది. నాన్న తీవ్రంగా ముఖం పెట్టి "నీకేమొచ్చిందే! రిక్షా ఎక్కు. దిగేశావేమిటి?" అని కోప్పడ్డాడు.

"తమ్ముడు..." అని ఆ పాప పెదవి కదిల్చిందో లేదో "నువ్వేం చిన్నపాపా యివా? మూడోక్లాసుకి వచ్చావు - తమ్ముడు సాయంరావాలా నీతో?" అని కసిరింది అమ్మ. రిక్షామనిషి "ఎక్కుపాపా! టైమై పోతుంది. ఆయనతోటి నీకొంది? స్కూలుకి వస్తే వస్తాడు. లేకుంటే లేదు" అన్నాడు. పాప దీనంగా రిక్షా ఎక్కింది. నాలుగేళ్ళ ఆ పిల్లవాడు టక్కున ఏడుపు ఆపి, వాళ్ళమ్మచేయి గట్టిగా పట్టుకుని, యింట్లోకి పోదాం రమ్మని లాగుతున్నాడు. రిక్షా వెళ్ళింది. పాప - అమ్మానాన్నకి 'టాటా' కూడా చెప్పకుండా ప్రయాణమైంది. సరస్వతికి లోపలకి వెళ్ళాలనిపించక, ఎదురుగా మందార చెట్టుని, దానిపైకి పాకిన కాశీరత్నం తీగెని చూస్తోంది. 'పిచ్చి పాపా! తమ్ముడితో వంతుపడి బడి మానేస్తే- బతుకంతా విచారిస్తావే!" అనుకుంది.

కొత్తపల్లిలో తాటాకు పాక, పైన ఆనపతీగె, బావి పక్కన మందారచెట్టు - నలుగురు అన్నదమ్ముల మధ్య సరస్వతి ఒక్కతే ఆడపిల్ల. అందుకే ఎంతో గారాబం. నాలుగో తరగతిలో వుండగా బడికి వెళ్ళనని ఏడ్చింది. అమ్మతో కలిసి గిన్నెలు తోము తానని, బడి మానేసి పెద్దవాళ్ళు ఆడ పిల్లలతో కలిసి ఆడుకొంటానని గోలచేసి బడికి వెళ్ళలేదు.

"మా తల్లీ! ఆడుకో" అని మానిపించారు. అంతే, పదహారేళ్ళున్న సాంబశివుడితో వున్నంతలో పెళ్ళి చేశారు. సరస్వతి - బాలసరస్వతి - కాపురానికి వెళ్ళింది పదిహేనేళ్ళకి - పదహారో ఏట మొదలైన చూలింత, బాలింత జీవితం - 27 ఏళ్ళకి, బతికిన నలుగురు పిల్లలతర్వాత, పోయిన యిద్దరు పిల్లల తర్వాత, వెరసి ఆరుకాన్పుల తర్వాత ఆగింది. పద్దులు రాసే చదువొస్తే చాలు అంటారు. కానీ ఆ పద్దులు కూడా రాసే అవసరం లేని ఆదాయం సాంబశివుడి కుటుంబానిది. పొలాల మీద ఆదాయం అంతంత మాత్రం కావడంతో అవి కాస్తా అమ్మేసి, పట్నంలో ఫ్యాన్సీ దుకాణం పెట్టాలని వచ్చారు.

పట్నంరాబట్టే, ఆరోకాన్పు సమయంలో ఆస్పత్రి ముఖం చూసింది సరస్వతి. డాక్టరు పెట్టిన అతి ఘోరమైన చీవాట్లతో, మరి కాన్పురాకుండా ఆపరేషన్ జరిగింది. సరస్వతి చూపునిలిచినట్లు. యింకా ఆ మందార మొక్క వంకే చూస్తోంది - చూస్తున్నట్లు తెలియకుండానే.



"అమ్మా!" అని పిలుపు లోపల్నుంచి - రెండో కూతురు లక్ష్మి పిలుస్తోంది. దాని పాపాయికిప్పుడు నెలవెళ్ళింది. పురిటికి తీసుకొచ్చే స్తోమత సరస్వతికి లేదు. కానీ, దాని అత్తవారు ఏం చేస్తారోనని భయానికి తీసుకువచ్చింది. లక్ష్మికిప్పుడు పదిహేడో ఏడు. కింద టేడాది సంబంధం చాలా బాగుందని అన్నయ్యలు చెబితే పెళ్ళి చేసేసింది. అదుగో బాజా అంటే యిదుగో బిడ్డ - అనే కొత్త సామెత పుట్టాలి యిలాంటి జీవితాలు చూస్తే, కదూ? దానికి బిడ్డను ఎత్తుకోవడం రాదు - బట్టలు మార్చడం రాదు - పాలు కుడపడం రాదు. పైగా నీరసం.

మంచం మీద కూర్చుని, దానికి సాయం చేసి, జడ అల్లుతోంటే - లక్ష్మి అంటుంది కదా- 'అమ్మా అక్కయ్య పనే బాగుందే' అని. 'ఎందుకే?' అన్నది సరస్వతి ఆశ్చర్యపోతూ "బావకి అక్క అంటే ప్రాణం - ఇన్నాళ్ళు మోయడం, చచ్చి, బతికి పిల్లను కనడం, ఏడుస్తూ దీన్ని పెంచడం లేకుండా - మొదటే తీయించేశాడు అన్నది పుట్టబోయేది ఆడపిల్ల అని తెలిసి, తెలివి గల మొగుడు, చాలా జాగ్రత్తపడి ఆ ప్రాణిని ఆరంభంలోనే అంతం చేశాడు. అందుకని పెద్దక్క గొప్ప అదృష్టవంతురాలు.

తన చేతిలో వున్నదాని జుట్టు వూడి వచ్చేట్లు పీకి, వీపు మీద ఒక్కదెబ్బ వేయాలనిపించింది సరస్వతికి. పచ్చి బాలెంత - అందునా తనుకన్న బిడ్డ - కోపం అణచుకొని "బుద్ధితక్కువ మాటలు మాట్లాడకు. దానిం బతుకులో యింకా ఎంత అదృష్టం వున్నదో పెద్దవాళ్ళం చూసుకుంటాంలే" అన్నది తీవ్రంగా.

వంటింట్లోకి వెళ్ళి కూరగాయలు తీసి ముందువేసుకుంది. పదకొండు గంటలలోగా ఏదో ఉడకేసి, దానికి పెట్టి, బట్టలుతికించి, ఆరవేసి, దుకాణానికి చేరుకోవాలి. లేకపోతే గల్లాపెట్టి గుల్ల అవుతుంది. ఉల్లిపాయలు తరుగుతూ కళ్ళలోంచి మరీ నీళ్ళు రాకుండా కిటికీలోంచి,కనబడే జామచెట్టువంకచూస్తోంది. ఉల్లిపాయలు తరిగితేనే, కళ్ళల్లో నీళ్ళు

# పండుగ సంబరంగా గడవాలంటే....

పండుగ వస్తోందంటే ప్రతివారికీ ఉషారుగానే ఉంటుంది. ముఖ్యంగా, చిన్నపిల్లలు కొత్తబట్టలను ఎప్పుడెప్పుడు కట్టకుందామా అని ఉవ్విళ్ళూరుతూం టారు. ప్రతిరోజూ వారికుండే దిన చర్యకు భిన్నంగా ఉంటుంది పండుగా రోజు. ఇంట్లో అందరూ సరదాగా గడుపుతూంటే, గృహిణి మాత్రం తీరికకాని పనులతో ఎంతోహైరానపడుతూంటుంది. ప్రతిరోజూ ఉండే పని కంటే పండుగనాడు మరింత శ్రమించవలసి ఉంటుంది, ఇల్లాలు. పండుగకు ప్రత్యేకంగా కొన్ని పనులు అదనంగా ఉంటాయి. పిల్లలకు అభ్యంగనస్నానాలు, ఇంటి శుభ్రత, గడపలను పసుపు, కుంకుమలతో అలంకరిం చటం, ఇంట్లో ముగ్గులు పెట్టడం, మామిడితోరణాలు కట్టడం, ప్రత్యేకమయిన వంటకాలు, పిండివంటలు తయారు చేయడం, ఇంటికి అతిథులు, బంధువులు వస్తూంటే వారిని సగౌరవంగా ఆహ్వానించి, వారికి మర్యాదలు చేసి సాగనంపటం లాంటి ఎన్నెన్నో పనులతో సతమత మవుతూ ఎంతగానో అలసిపోతుంది, గృహిణి. కొంతసమయమయినా విశ్రాంతిలభించక పోవటంతో పండుగ ఉత్సాహమంతా చప్పగా చల్లారిపోతూంది ఆకుటుంబంలోని స్త్రీకి. కుటుంబ సభ్యులంతా ఎంతో సరదాగా పండగ సంరంభలోవుంటే, అధిక శ్రమవల్ల, పని ఒత్తిడి వల్ల గృహిణి మాత్రం అలసటతో, నీరసంగా వున్నా ఆశ్చర్యం లేదు.

పండుగ అంటే కుటుంబ సభ్యులందరూ కలసి ఆనందంగా గడపాలి. అన్ని విషయాల్ని గుర్తించి, తదనుగుణంగా ప్రవర్తించాలి. పండుగ పనులన్నీ ఇంటిఇల్లాలి మీదనే నెట్టెయ్యకుండా, కుటుంబ సభ్యులందరూ ఆమెకు సహకరించాలి.

పండుగను ఎల్లా జరుపుకోవాలి అన్నది కుటుంబ సభ్యులందరూ కలసి చక్కగా ఆలోచించుకుని, ఒక పథకం ప్రకారంగా అందరూ తలా ఒక పనీచేస్తే, పండుగ ఆనందాన్ని అనుభవిస్తూ, పండగ రోజంతా ఎంతో ఆనందంగానూ, నంబరంగానూ గడవ గలుగుతారు.

1. పండుగకుకొన్ని రోజుల ముందుగానే, పండుగకు అదనంగా కావలసినవస్తువులను బజారునుంచి కొని తెచ్చుకోవాలి.

2. పిల్లలకు కొత్త బట్టలు కుట్టించాలంటే కూడా, పండుగకు ముందుగానే బట్టలను కొని కుట్టించాలి. లేకపోతే, టైలరుకు పని ఒత్తిడి ఎక్కువగా ఉండి, బట్టలు పండుగకు అందివ్వలేకపోవచ్చు.

3. పిల్లలకు రెడీ మేడ్ డ్రస్సులు కొనాలంటే పండుగకు ఒకటి రెండు రోజులముందు షాపింగ్ చేసేకంటే ఓవారం పదిరోజుల ముందుగా షాపింగ్ చేయడం మంచిది. పండుగరోజుల్లో, బట్టలషాపులు రద్దీగా ఉండి, షాపింగ్‌కు ఎక్కువ సమయం పట్టవచ్చు, తీరికగా మనకు కావలసినవి ఎంచుకునే వ్యవధి ఉండదు. ఆ సమయంలో రద్దీ ఎక్కువగా ఉండటంవల్ల.

4. బూజులు దులపటం, ఇల్లుకడగటం, ముగ్గులు పెట్టడం లాంటి పనులన్నీ ఒక్కరోజే చెయ్యాలను కోకూడదు. గృహకృత్యాలతో పాటు పండుగ ముందు నుంచే రోజుకొక అదనపు పనిచేస్తూంటే, ఇల్లాలికి పనిచేయటంలో అధిక శ్రమ కలుగదు.

5. పండుగరోజుకు ముందుగానే కొన్ని నిలవ పిండివంటలను చేసుకోవడం వల్ల, పండుగనాడు ఇంటికి వచ్చే అతిధులకు పెట్టవచ్చు. పండుగ నాడు ఎక్కువ పిండివంటలు చేసే శ్రమ తగ్గుతుంది.

6. పండుగరోజు, కుటుంబ సభ్యులంతా తలాఒక పనీ చేయడం వల్ల గృహిణికి అధికశ్రమ, అలసట ఏర్పడదు. పండుగ పనులను అందరూ కలసి చేసుకుంటే వారికీ ఆనందం కలుగుతుంది. పండుగనాడు పనులను పంచుకోవడం వారికి సంబరంగానే ఉంటుంది.

7. కుటుంబ సభ్యులందరూ కలసి పనులను చేయడం వల్ల, పనులుత్వరగా పూర్తవుతాయి. అందరిలో సమభావన, ఐకమత్యం పెంపొందుతాయి. చక్కగా కొత్తబట్టలు ధరించి స్నేహితుల ఇళ్ళకు, బంధువుల ఇళ్ళకు వెళ్ళి పండుగ శుభాకాంక్షలు తెలిపిరావచ్చు.

8. పండుగ అందరికీ ఆనందాన్ని కలిగిస్తుంది, అయితే, ఆ సంబరాన్ని గృహిణి కూడా అనుభవించా లంటే కుటుంబసభ్యుల సహకారం, సహాయం, ఆదరణ అమెకు ఎంతో అవసరం.

- కె. నిర్మల

---

వచ్చేది. అసలు కన్నీళ్ళురావడం ఎప్పుడో మానేశాయి. నలుగురు పిల్లల్ని, చిన్నకిరాణా దుకాణాన్ని, ఉబ్బసంతో బాధపడే తల్లిని సరస్వతికి వప్పగించి, అర్ధాయుష్షులోనే చచ్చిపోయాడు సాంబశివం.

ఏం చేయాలి? సముద్రంలోంచి ఉప్పెన పుట్టి, ముంచేస్తే ఏం చేయాలి? ఒకరు చేసేది ఏముంది? పెనుకెరటం వెనక్కి వెడుతూ, దారిలోని ప్రాణాలు, యిళ్ళు వూడ్చిపట్టుకొని పోయి మింగేస్తుంది.

కానీ, ఒక బిడ్డల తల్లి ఎదురుయీదవలసిందే. తనని నమ్ముకున్న వారందరినీ బతికించి, తాను చివికి, హరించుకునిపోవలసిందే. కిరాణా దుకాణంలో కూర్చుంది. ఆడపిల్లలిద్దర్నీ ఏడెనిమిది తరగతుల్లో వుండగా పెళ్ళిళ్ళు చేసి పంపించేసింది. అమ్మో సరస్వతి సమర్ధురాలు, ఆ పిల్లల్ని తగిన అయ్యల చేతుల్లో పెట్టి, బరువు వదుల్చుకుంది అన్నారు. ఆ బరువు, నీటిలో తడిసిన దూదిలా, రెండింతలై తిరిగి వళ్ళో వచ్చి పడితే మాత్రం, వాళ్ళదేం పోయింది?

ఆ తర్వాతి వాడే అబ్బాయి - వాడికెంత - పదిహేను నిండాయి. ఎంత ప్రయత్నించినా వాడు ఏడో తరగతి పాస్ కాలేకపోయాడు - వాడిని చేర్పించిన బళ్ళో పాపం టీచర్లు మంచివాళ్ళు. ప్రశ్నా పత్రం ప్రకారం, సమాధానాలన్నీ బోర్డుమీద రాసేసేవారు. అది చూసి కాపీ రాయడం కూడా రాని - సరస్వతి పుత్రుడు - ఏడో తరగతిలో రెండు డింకీలు కొట్టాడు.

ఇప్పుడు, తండ్రి ప్రారంభించి, తల్లి నిలబెట్టిన కిరాణా దుకాణం, గల్లాపెట్టె దగ్గర పొద్దున్న ఓ మూడు నాలుగు గంటలుకూర్చుంటాడు. సాయంత్రం ఏడు గంటలకి, నూనూగు మీసాల నేస్తాలను కలిసి వాళ్ళను వెంట వేసుకొని వచ్చి, సోడాలో ఏవో తాగించి, అమ్మ దగ్గర డబ్బుతీసికొని వెడతాడు - చాలా సినిమాహాల్సుకి ప్రధానపోషకుడు. కాని మనస్సుంటే, కాస్సేపు వాడు అమ్మ కాలు చూస్తాడు.

చివరిది - భారతి - ఎనిమిదోతరగతికి వచ్చింది. బుద్ధిగా చదువుకుంటోంది.

సంక్షిప్తంగా చూస్తే, సరస్వతి జీవితం ఏముంది? ఈ నలుగురుకాక మరొక కూతురు, కొడుకు కూడా వుండేవారే - వాళ్ళు పసితనంలో చనిపోకపోతే.

సరస్వతికి బాగా జ్ఞాపకం - ఏడాది పిల్లవాడు, మూడేళ్ళ పిల్ల, వాళ్ళిద్దరికీ ఒకేసారి జబ్బుచేసింది. అప్పటికే పట్నం చేరుకున్నారు కనుక ఆస్పత్రిలో వేశారు. అత్తగారు మనుమడిని గురించి శోకాలుపెడుతూ, వార్డులోనే కూర్చుంది. పది రోజులైనా వుండాలి అన్నారు ఆస్పత్రిలో. కానీ ఆ నాయనమ్మ వుండనిస్తేనా? దీనికి మందులు రాయించుకో, యింటికి తీసుకుని నువ్వుపో. ఇంట్లో వాళ్ళకి వంట ఎట్లా, వార్పు ఎట్లా - నేను నా మనుమడిని చూసుకుంటాను. ఎంతైనా, మగబిడ్డ - వాడిని వదిలేస్తమా!" అని సాధించి పోసి, ఆస్పత్రివాళ్ళు వద్దంటున్నా వినకుండా మనుమరాలిని యింటికి పంపేసింది. ఆ పిల్ల ఆరాత్రే కన్నుమూసింది.

ఎంత ఏడిస్తే ఏం లాభం? కడుపు తీపితో కుమిలి గుండెలు బాదుకుంటే ఏం లాభం?

ఉల్లిపాయలు అవతల పెట్టి కొంగుతో ముఖం తుడుచుకుంది. లోపల పసిపిల్ల - తనమనుమరాలు - గుక్కపట్టి ఏడుస్తోంది. దాన్ని కన్న తల్లి - అదీ ఒక చిన్న పిల్లేగా - శాపనార్ధాలు పెడుతోంది. ఏమిటి యీ చరిత్ర? తన బ్రతుకు మట్టి కొట్టుకొనిపోయింది. కన్నపిల్లలంటే ప్రేమ పొంగుకుని రాదు. కట్టుకున్న వాడు పోయినందుకు ఏడిచే ఓపిక కూడా లేదు. ఆడదిగా - పసితనంలో చదువులేక ఉన్నతంగా బతకలేక, హాయిమని తలెత్తుకుని తిరగలేక - పొద్దు వాలితే కన్ను మూసేద్దాం అనుకునే సరస్వతి జీవితానికి అర్ధం ఏమిటి?

గబగబ పనిచేసుకుని, లక్ష్మిని రెండు తిట్టి, పసిపిల్లలకి నీళ్ళు పోసి, నిద్రబుచ్చి దుకాణానికి పరుగెత్తింది. కాఫీ నీళ్ళు గొంతులో పోసుకుంది.

అంతే. తినడానికి వీలేది?

మూడున్నరకి ఆఖరిపిల్ల - బడినుంచి వచ్చింది. వస్తూనే, దుకాణంలోని సీసాలోంచి గుప్పెడు చాక్లెట్లు తీసుకుంది.

"ఏమిటే?" అని సరస్వతి అరుస్తోంటే - "అమ్మా! నేను క్లాసుఫస్టు! ఇదుగోరిపోర్టు!" అనిఎదురుగా గిరాకీలున్నారని కూడా చూడకుండా తల్లి బుగ్గమీద ముద్దు పెట్టుకుంది. 'నాతల్లే! నాతల్లే! మా భారతి బంగారం!" అంటే-

"భారతి అన్నా, సరస్వతి అన్నా ఒకటే కదమ్మా?" అన్నది ఆపాప - దాని భాషాజ్ఞానం వలకపోస్తూ.

"కాదమ్మా - యిది చదువురాని సరస్వతి - నీవు దేశమేలే భారతివి కావాలి!" అని దగ్గరకు తీసుకోబోయి "ఫోః గిరాకులున్నారు." అని తెచ్చిపెట్టుకున్న కోపంతో చిన్నగా కసురుకుంది.

[ఆకాశవాణి ప్రసారితం]